హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు:**
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)

కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే - ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.
* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.

హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.
©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం:**

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాలలో " బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు:**

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
    - పిల్లల వయస్సు
    - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
    - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము:**

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
    - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
    - యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 3: యోసేపును గురించి మరియు మోషే పుట్టుక గురించి పరిచయము . . . . . . . 1
2. చెరసాలలో నుండి అధికారము లోనికి . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 2

## అధ్యాయము 1: Series 3: యోసేపును గురించి మరియు మోషే పుట్టుక గురించి పరిచయము

యోసేపు జీవితచరిత్ర ఆదికాండము చివరి పదమూడు అధ్యాయాలలో వ్రాయబడింది. దాదాపు 90 సంవత్సరముల కాలాన్ని ఆ అధ్యాయాలు వివరిస్తాయి. యోసేపు జీవితాన్ని వివరించడానికి ముందుగా ఆ అధ్యాయాలు మనము జాగ్రత్తగా చదవాలి. యోసేపు జీవితంలో ప్రతి పరిస్థితిలో దేవునిసహాయము మనము చూడగలము. కరవు సమయములో యోసేపు తన కుటుంబాన్ని రక్షించగలిగాడు. యోసేపు క్రీస్తుకు గుర్తుగా ఉన్నాడు. యోసేపు తండ్రిచేత ఎంతో ప్రేమించబడ్డాడు, కానీ తండ్రినుండి దూరం చేయబడ్డాడు. తనను ద్వేషించే వారిచేత ఎన్నోహింసలుపొంది చెరసాలలో వేయబడి చనిపోయేస్థితికి వచ్చినా దేవుని యందలి విశ్వాసాన్ని వదిలిపెట్టలేదు. మరణమును తప్పించుకుని తిరిగి చెరసాల నుండి బయటకు వచ్చాడు. ఐగుప్తుదేశములో ఎంతో గొప్ప స్థానంలో ఉంచబడ్డాడు. ఐగుప్తులో తనకు కలిగిన అధికారాన్ని బట్టి తన కుటుంబపువారు కరవుచేత మరణించకుండా కాపాడాడు. వారికి అందరికీ ఎన్నో బహుమానాలు కూడా ఇచ్చాడు.

ప్రభువైన యేసు కూడా తన తండ్రియైన దేవుని చేత ఎంతో ప్రేమించబడ్డాడు, కానీ తండ్రికి దూరమయ్యాడు. దుష్టుల చేత ఎన్నెన్నో శ్రమలను పొంది సిలువ వేయబడి తిరిగి లేచి పరలోకమునకు ఎక్కిపోయాడు. యేసు పరలోకమునందు ఆసీనుడై నిత్యమరణము నుండి పురుషులను ,స్త్రీలను, బాలురను, బాలికలను తప్పిస్తూ తన ఆశీర్వాదాలను అందరికి అనుగ్రహిస్తున్నాడు.

యోసేపు జీవితం ఎంతో ఆసక్తిగా, ప్రేరేపించేదిగా ఉంటుంది. యోసేపు ఎదుర్కొన్న పరిస్థితులన్నింటిలో కూడా దేవుడు అతనికి తోడుగా ఉన్నాడు అనే విషయం పిల్లలకు పదేపదే గుర్తు చేయాలి. ప్రభువు మనందరి జీవితాలలో జరిగే విషయాలలో తోడుగా ఉంటూ, అన్నింటిని మన మంచికొరకు తన మహిమకొరకు జరిగిస్తాడు.

ఇశ్రాయేలీయులు 430 సంవత్సరములు ఐగుప్తు దేశములో బానిసలుగా జీవించారు. నిర్గమకాండములో మోషేను గురించి వ్రాయబడింది. ఇశ్రాయేలీయుల పట్ల దేవుడు కలిగియున్న ప్రణాళికను అబ్రాహాముతో నిబంధన చేసినప్పటి నుండి మనము గుర్తించవచ్చు. యోసేపు జీవితం చరిత్రలో ఒక భాగం. దేవుడు వాగ్దానములు నెరవేర్చేవాడు అనే విషయాన్ని కూడా మనము ఈ పాఠాల ద్వారా నేర్చుకొనవచ్చు.

ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి తిరిగి కనానుదేశమును రప్పించుటకు దేవుడు మోషేను నాయకుడిగా ఎన్నుకున్నాడు. ఈ విషయాన్ని దేవుడు ముందుగానే అబ్రాహామునకు వాగ్దానం చేశాడు( ఆది. 17: 7,8). మోషే కూడా రక్షకునిగా,యాజకునిగా, నాయకునిగా ఉండి క్రీస్తుకు మాదిరియై ఉన్నాడు. చిన్న బిడ్డ గా ఉన్నప్పుడు క్రీస్తువలె మోషే కూడా మరణము నుండి తప్పించబడ్డాడు.

# అధ్యాయము 2:   చెరసాలలో నుండి అధికారము లోనికి

**ఆదికాండము 39:20-41:46**

**ఉద్దేశము**: జీవితములో కష్టాలు ఉన్నా, సంతోషం ఉన్నా క్రైస్తవులు దేవునికి ప్రీతికరం గా జీవించాలి అని బోధించుట.

**ముఖ్యాంశము**: ఎంతో నిరాశతో కూడిన పరిస్థితులు మీకు ఎప్పుడైనా ఎదురయ్యాయా? మీ తల్లిదండ్రులు పుట్టినరోజు కానుకగా సైకిల్ గాని కంప్యూటర్ గాని బహుమతిగా ఇస్తాము అని మీకు చెప్పారు అనుకుందాం, కాని మీ పుట్టినరోజు నాడు మీ అమ్మ దగ్గరకు వచ్చి - "నీకు బహుమతి కొనడానికి కావలసినంత డబ్బు ఇప్పుడు లేదు. వచ్చే సంవత్సరం తప్పకుండా కొంటాము" అని చెప్తారు అనుకోండి. బాధగా అనిపిస్తుంది కదూ! మరుసటి సంవత్సరము కూడా వారు కొనలేని పరిస్థితిలో ఉంటే మీకు ఎలా అనిపిస్తుంది? చాలా నిరాశకు గురి అవుతారు కదూ! అలా ప్రతిసారి ఎదురు చూడడం ఎంతో బాధ కలిగిస్తుంది.

**గతవారము**: గతవారం నేర్చుకున్నకథ మీకు గుర్తుందా? పానదాయకుల అధిపతి, భక్ష్యకారుల అధిపతికి వచ్చిన కలల భావాన్ని దేవుని సహాయముతో యోసేపు వారికి వివరించగలిగాడు. పానదాయకుల అధిపతికి ఏమి జరిగింది? యోసేపు అతడిని ఏమి అడిగాడు? ఫరో రాజు తనను చెరసాల నుండి విడిపిస్తాడు అని యోసేపు రోజులు, వారాలు, నెలలు ఎదురు చూడసాగాడు. తరువాత ఆ పానదాయకుల అధిపతి తన మనవిని మరిచిపోయాడు అని గ్రహించాడు. యోసేపుకు ఎంత గొప్ప నిరాశ కలిగిందో కదా? అంతకాలం ఎదురు చూడటం ఎంతో కష్టంగా అనిపించి ఉండవచ్చు. తాను చెప్పినది నెరవేరువరకు దేవుని వాక్యం యోసేపును పరీక్షించుచుండెను అని కీర్తన 105:19 లో వ్రాయబడింది. తన పట్ల దేవుని ప్రణాళిక, ఆలోచనలు ఎంతో ఉన్నతమైనవో యోసేపు ఊహకు కూడా అందలేదు.

**చెరసాల**: యోసేపు చెరసాలలో ఉన్నాడు. తన తండ్రి, తమ్ముడు గుర్తుకు వచ్చినప్పుడు ఎంతో బాధ పడి ఉండవచ్చు. వారిని విడిచిపెట్టి యోసేపు ఎప్పుడూ దూరంగా ఉండలేదు. తన సహోదరుల ప్రవర్తనలో ఏమైనా మార్పు కలిగి ఉంటుందా అని ఆలోచించి ఉండవచ్చు. ఏ విధమైన తప్పు చేయనప్పటికి, జైలులో ఉండటం యోసేపుకు దుఃఖాన్ని కలిగించి ఉంటుంది. కష్టమైన పరిస్థితుల్లో ఉన్నప్పటికి యోసేపు ప్రభువుపై విశ్వాస ముంచాడు. జైలులో ఉన్నవారికి సహాయం చేస్తూ సంతోషంగా ఉండేవాడు. చెరసాలలో కూడా ప్రభువు అప్పగించిన పరిచర్య నమ్మకంగా, సంతోషంగా చేసేవాడు. ప్రభువు యోసేపు పనులన్నింటిలో అతనిని ఆశీర్వదించాడు.

**ఫరో యొక్క స్వప్నములు (కలలు)**: రెండు సంవత్సరములు గడచిన తరువాత ఐగుప్తు రాజు అయిన ఫరో కొన్ని కలలు కన్నాడు. ఫరో ఏటి (నది) దగ్గర నిలిచియుండగా చూపునకు అందమైనవియు బలిసినవియు నైన యేడు ఆవులు ఏటిలో నుండి పైకి వచ్చుచు జమ్ములో మేయుచుండెను. వాటి తరువాత చూపునకు వికారమై చిక్కిపోయిన మరి యేడు ఆవులు ఏటిలో నుండి పైకి వచ్చుచు ఏటి యొడ్డున ఆ ఆవుల దగ్గర నిలుచుండెను. చిక్కిపోయిన ఆవులు బలిసిన ఆవులను తినివేయు చుండెను. ఫరో రెండవసారి నిద్రించినప్పుడు మరొక కల వచ్చింది. రెండవ కలలో మంచి పుష్టిగల ఏడు వెన్నులు ఒక దంటున పుట్టగా తూర్పు గాలిచేత చెడిపోయిన ఏడు పీల వెన్నులు వాటి తరువాత మొలిచెను. అప్పుడు ఆ ఏడు బలహీనమైన వెన్నులు పుష్టిగల వెన్నులను మ్రింగివేసాయి.

అంతలో ఫరో మేలుకొని అది కల అని గ్రహించాడు.

తెల్లవారినప్పుడు తనకు కలలు వచ్చిన సంగతి గుర్తుకు వచ్చి ఫరో మనసు కలవరపడింది. ఆ కలలకు అర్థము ఏమిటో ఫరోకు తెలియలేదు. ఫరో ఐగుప్తు శకునగాండ్రను, విద్వాంసులను అందరిని పిలిపించి తన కలలను వారికి వివరించి చెప్పాడు. కాని వారు ఆ కలల భావము తెలుపలేక పోయారు. అప్పుడు ఆ విషయాలు తెలుసుకున్న పానదాయకుల అధిపతి ఫరోతో - " నేడు నా తప్పిదములను జ్ఞాపకము చేసికొనుచున్నాను" అని చెప్పాడు. చెరసాలలో భక్ష్యకారుల అధిపతికి, తనకు వచ్చిన కలలను యోసేపు వివరించి చెప్పడం, ఆ విధముగానే జరగడం ఫరోకు చెప్పాడు. యోసేపు తనను జ్ఞాపకముంచుకొనుమని చెప్పిన సంగతిని తాను మరచిపోయినట్టు కూడా చెప్పాడు. వెంటనే ఫరో యోసేపును చెరసాల నుండి పిలిపించాడు. చెరసాల నుండి బయటకు రాగానే యోసేపుకు ఎలా అనిపించి ఉండవచ్చు? ఒక కలలాగా కనిపించి ఉండవచ్చు. యోసేపును త్వరగా చెరసాల నుండి బయటకు తెచ్చి క్షౌరము చేయించి, మంచి

బట్టలు తొడిగించి ఫరో దగ్గరకు తీసుకొని వచ్చారు.

**యోసేపు ఫరో స్వప్నముల(కలల)ను వివరించుట**: యోసేపు ఫరో యెదుట నిలువగా ఫరో అతనితో - "నేనొక కలగంటిని దాని భావమును తెలుపగలవారెవరును లేరు. నీవు కలలు వినినయెడల దాని భావములు తెలుపగలవు అని నిన్నుగూర్చి వింటిని" అని చెప్పాడు. అందుకు యోసేపు - "అది నా వలన కాదు దేవుడే ఫరోకు క్షేమకరమైన ఉత్తరమిచ్చును" అని చెప్పాడు. ఫరో తన కలను గురించి చెప్పగా యోసేపు దేవుని సహాయము వలన వాటిని వివరించ సాగాడు.

యోసేపు ఫరోతో - "ఫరో కనిన కల ఒక్కటే. దేవుడు తాను చేయబోవుచున్నది ఫరోకు తెలియజేసెను. యేడు మంచి ఆవులు యేడు సంవత్సరములు, ఆ యేడు మంచి వెన్నులు యేడు సంవత్సరములు. కల ఒక్కటే. వాటి తరువాత చిక్కిపోయి వికారమై పైకి వచ్చిన యేడు ఆవులును యేడు సంవత్సరములు. నేను ఫరోతో చెప్పు మాట ఇదే. దేవుడు తాను చేయబోవుచున్నది ఫరోకు చూపించెను. ఐగుప్తు దేశమందంతటను బహు సమృద్ధిగా పంట పండు యేడు సంవత్సరములు వచ్చుచున్నవి. మరియు కరువు గల యేడు సంవత్సరములు వాటి తరువాత వచ్చును. అప్పుడు ఐగుప్తు దేశమందు ఆ పంట సమృద్ధి యావత్తు మరువబడును. ఆ కరవు దేశమును పాడుచేయును. దాని తరువాత కలుగు కరవు చేత దేశమందు ఆ పంట సమృద్ధి తెలియబడక పోవును. ఆ కరవు మిక్కిలి భారముగా ఉండును. ఈ కార్యము దేవుని వలన నిర్ణయింపబడియున్నది. ఇది దేవుడు శీఘ్రముగా జరిగించును. అందుచేతనే ఆ కల ఫరోకు రెట్టింపబడెను" అని చెప్పాడు.

కాబట్టి ఆ కరవును ఎదుర్కొనడానికి వివేక జ్ఞానములు గల ఒక మనిషిని ఏర్పాటు చేసుకుని ఐగుప్తు దేశం మీద అతనిని నియమించుకుని పంటలు సమృద్ధిగా పండిన సంవత్సరములలో ఐదవ భాగం పంట కూర్చి దాచి ఉంచుకోవాలి అని చెప్పాడు. కరవు చేత ఐగుప్తు నశించి పోకుండా దాచి ఉంచిన ఆహారమును పంచిపెట్టాలి అని వివరించాడు.

**యోసేపును అధికారిగా నియమించుట**: యోసేపు మాటలు ఫరో దృష్టికి సరియైనవిగా అనిపించాయి.

అప్పుడు ఫరో యోసేపుతో - "దేవుడు ఇదంతయు నీకు తెలియ పరచెను గనుక నీవలె వివేక జ్ఞానములు గల వారెవరును లేరు. నీవు నా ఇంటికి అధికారివై యుండవలెను. నా ప్రజలందరు నీకు విధేయులై యుందురు" అని చెప్పాడు. ఫరో ఐగుప్తు దేశమంతటి మీద యోసేపును అధికారిగా నియమించాడు. ఫరో రాజుగా ఉన్నప్పటికిని, తన తరువాత యోసేపుకు సమస్త అధికారాన్ని ఇచ్చాడు. ఫరో రాజుకు యోసేపు ప్రధానమంత్రిగా ఉన్నాడు. అప్పుడు ఫరో తన చేతికి ఉన్న ఉంగరం తీసి యోసేపు చేతికి పెట్టి, సన్నపునార బట్టలు తొడిగించి మెడకు బంగారు గొలుసు వేశాడు. ఆ ఉంగరముతో యోసేపు అన్ని అధికార సంబంధమైన పత్రాల మీద ముద్ర వేయవచ్చు. అప్పటి నుండి యోసేపు యొక్క ప్రతి ఆజ్ఞకు ఐగుప్తులోని ప్రతి ఒక్కరు లోబడవలెను అని ఫరో ప్రకటించాడు.

ఫరో తన రెండవ రథము మీద యోసేపును ఎక్కించి ఐగుప్తులో ఊరేగించాడు. జనులు రథము ముందు నడచుచు యోసేపుకు నమస్కరించి వందనము చేయండి అని కేకలు వేశారు. యోసేపు సెలవు లేకుండా ఐగుప్తు దేశమందంతటను ఏ మనుష్యుడును తన చేతి నైనను కాలి నైనను ఎత్తకూడదని చెప్పాడు. ఫరో యోసేపుకు వివాహము చేసి అవసరమైనవి అన్నీ ఇచ్చాడు. యోసేపు ఫరో తనకు అప్పగించిన పని చేయుటకు సిద్ధంగా ఉన్నాడు.

**సందేశము**: ఈరోజు ఎంత అద్భుతమైన విషయాన్ని మనము విన్నాము. ఎవరి జీవితంలోనైనా ఒక్క రోజులో అంత మార్పు సంభవిస్తుందా? యోసేపు ఆ దినము కూడా నిద్రలేచి చెరసాలలో తన పనులను చేసుకుంటూ ఉండి ఉండవచ్చు. వెంటనే కొందరు మనుష్యులు వచ్చి ఫరో యొద్దకు త్వరగా తీసుకుని వెళ్లి ఉంటారు. కొన్ని గంటలలోనే యోసేపు జీవితంలో అన్నీ మారిపోయాయి.

* జైలులో బందీగా ఉన్న యోసేపు, అందమైన ఇంటిలో స్వేచ్ఛగా ఉండబోతున్నాడు.
* జైలులోని ఖైదీలకు పరిచర్య చేయుటకు బదులుగా, ఐగుప్తు దేశముపై అధికారిగా ఉండబోతున్నాడు.
* జైలులో ఖైదీల వస్త్రాలకు బదులు, సన్నపునార వస్త్రములు ధరించాడు.
* జైలులో ఏమీ లేదు గాని, ఇప్పుడు బంగారు గొలుసు ధరించాడు.

* జైలులో భోజనమునకు బదులు, రాజ గృహములో విందును కలిగియుండబోతున్నాడు.

* జైలులో బంధింపబడి ఉండుటకు బదులుగా ఐగుప్తు దేశము అంతా సంచరించనై యున్నాడు.

ఎన్నో శ్రమలు ఎదుర్కొనిన యోసేపు జీవితములో అకస్మాత్తుగా ఎంత మార్పు! యోసేపు ప్రభువుకు ఎంతగానో కృతజ్ఞతలు చెల్లించి ఉండవచ్చు. యోసేపుకు భార్య ,పిల్లలు చక్కటి కుటుంబం ఏర్పడింది.

ఎన్నో సౌకర్యాలు కలిగినప్పటికి, యోసేపు హృదయములో ఎటువంటి మార్పులేదు. చెరసాలలో ఉన్నప్పుడు ప్రభువును విశ్వసించి నట్లుగానే, రాజ గృహములో ఉన్నాకూడా అదే విధమైన విశ్వాసాన్ని కలిగియున్నాడు. చెరసాలలో పానదాయకుల అధిపతి కలను వివరించిన రీతిగానే, రాజైన ఫరో కలను కూడా వివరించాడు. కలల భావము చెప్పుట దేవునికి మాత్రమే సాధ్యము అని వారితో చెప్పాడు. యోసేపు తన పూర్ణహృదయముతో ప్రభువును ప్రేమించాడు. చెరసాలలో ప్రభువుకు ఇష్టమైన రీతిగా పరిచర్య చేయుట నేర్చుకున్నాడు. అదే విధముగా ఐగుప్తు దేశపు రాజు దగ్గర పరిచర్య చేయుట కూడా ప్రభువు దగ్గరే నేర్చుకున్నాడు. దేవుడు మార్పులేని వాడు, యోసేపు కూడా మారిపోలేదు. తన కష్టాలు తీరినందుకు కలిగిన సంతోషం కంటె దేవుని చిత్తము తన జీవితములో నెరవేరుతున్నందుకు ఎంతో సంతోషంగా ఉన్నాడు.


**అన్వయింపు**: మనుష్యులు క్రీస్తును తెలుసుకుని క్రైస్తవులుగా మారినప్పుడు దేవుడు వారి పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ కలిగి ఉంటాడు. వారి జీవితాలలో కష్టాలు ఉన్నప్పటికి ప్రభువు వారితో ఉంటాడు. వారిపట్ల దేవుడు ప్రత్యేకమైన ప్రణాళిక కలిగి ఉంటాడు. ఎంతోమంది క్రైస్తవులు కష్టాల్లో కూడా ప్రభువు పట్ల విశ్వాసం కలిగినవారై సంతోషంగా ఉంటారు. యోసేపు వలె క్రైస్తవులు కూడా తమ కష్టాలలో కూడా దేవుని చిత్తాన్ని నెరవేర్చాలి అనే ఆశ కలిగి ఉండాలి. మనకు ఏది మంచిదో దేవునికి తెలుసు అనే నమ్మిక ఉండాలి.


**ఉదాహరణ**: రష్యా దేశములో ఒక క్రైస్తవ సేవకుడు ఉండేవాడు. యేసును గూర్చి ఇతరులకు చెప్పినందుకు అతడిని ఎనిమిది సంవత్సరములు జైలులో వేశారు. ఎటువంటి తప్పు చేయకపోయినా జైలులో ఉండవలసి వచ్చింది. ఆ జైలులో ఒకే గదిలో 50 మందితో కలిసి ఉండేవాడు. అక్కడ ఎంతో చలి, సరియైన ఆహారం ఉండేది కాదు. జైలులో ఎంతో కష్టమైన పనులు చేయించేవారు. చాలా అనారోగ్యంతో అతడికి గుండెజబ్బు వచ్చి మరణించే పరిస్థితి వచ్చింది.

అతడు జైలులో ఉన్నప్పుడు అక్కడి అధికారులతో ఎంతో దయతో ఉంటూ వారికి సహాయపడేవాడు. మిగిలిన వారితో

స్నేహంగా ఉండేవాడు. తన ఆరోగ్యం బాగా లేకపోయినప్పటికి, అందరితో కలిసి ఉండేవాడు. తరువాత అకస్మాత్తుగా అమెరికా దేశం వారు అతనిని తమ దగ్గరకు తీసుకుని వెళ్లారు. జైలు నుండి అతడు విడిపించబడి అమెరికాలో స్వేచ్ఛగా జీవించాడు. కుటుంబము కూడా అతడిని కలుసుకుని వారందరు సంతోషంగా దేవుని పరిచర్య చేయసాగారు. దేవుడు క్రైస్తవుల ప్రార్థనలు ఆలకించి ఆశ్చర్యకరంగా జవాబులు దయచేస్తాడు.

**కంఠతవాక్యము**: దేవుని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము ( రోమా 8:28)


దేవుడు యోసేపును చెరసాల నుండి.....
ఇనుప గొలుసుల నుండి ........
మురికి గుడ్డల నుండి .....
అంతఃపురానికి
బంగారు గొలుసుల వద్దకు
సిరి సంపదల వద్దకు
తీసుకెళ్లాడు.
ఆది. 42


దేవుడు యోసేపును చెరసాల నుండి.....
ఇనుప గొలుసుల నుండి .......
మురికి గుడ్డల నుండి ......
అంతఃపురానికి
బంగారు గొలుసుల వద్దకు
సిరి సంపదల వద్దకు
తీసుకెళ్లాడు.

ఆది. 42

# పదాలను వెతకండి

| | | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఏ | ఆ | భ | ర | శ | భ | జ్ఞా | ఛ | భి | ఛ | స | మృ | ద్ధి | య | శ |
| ఆ | వు | లు | త | య | ఘ | ను | ఆ | ర | భ | ధా | న్యం | య | ఋ | ప |
| ఏ | త | ఘ | ప | భి | బ | లు | క్షౌ | ర | ము | ధ | య | శ | ఛ | భ |
| ర | ఋ | య | క | శ | ట్ట | వి | ఆ | భ | వి | య | ఛ | త | ఏ | ఛ |
| య | భి | భి | ల | ఆ | లు | కా | ప | య | వే | ఆ | త | య | ర | ధ |
| భ | ప | ప | లు | భి | భ | ర | ర | ఘ | క | భ | య | ప | ర | త |
| మాం | ర | ప | క | నై | వె | మై | ఋ | త | ము | ధ | ఛ | ఆ | ధ | ఛ |
| త్రి | ఘ | ఛ | నే | లు | న్ను | న | ఆ | సె | న | తు | ధ | శ | భి | భ |
| కు | ఆ | రా | వా | భ | లు | ఛ | ఆ | య | ఛ | ర | త | శ | త | ప |
| లు | ఘ | జు | డు | ఘ | శ | భా | వ | ము | ధ | థ | ఆ | త | ఘ | శ |
| ఋ | ఋ | ము | ఆ | య | ఛ | ఆ | యా | ఘ | ధ | ము | ఋ | ఘ | ఋ | భ |
| పం | ట | ద్ర | శ | ఛ | ఋ | ర | జ | ఛ | ఋ | ర | క | ఋ | ర | శ |
| భి | ర | శ | య | ఘ | భి | య | కు | భి | ఘ | ఛ | రు | ర | ఘ | భ |
| ధ | ఏ | ఘ | ఛ | ఋ | ఆ | త | డు | ఘ | శ | య | వు | ప | ప | భ |
| ఆ | శ | భ | ఆ | ఘ | ఘ | ఘ | ఘ | ఘ | భ | ర | ర | ర | భ | ఋ |

**మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.**

1. నైలు
2. ఆవులు
3. వెన్నులు
4. ధాన్యం
5. మాంత్రికులు
6. జ్ఞానులు
7. కలలుకనేవాడు
8. భావము
9. క్షౌరము
10. బట్టలు
11. వికారమైన
12. సమృద్ధి
13. కరువు
14. వివేకము
15. పంట
16. రాజుముద్ర
17. రథము
18. ఆసెనతు
19. యాజకుడు